పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 5.3.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 250 ‖ వెల (Price) రూ.6.50

నవమి

మంగళవారం, సూర్యోదయం: 6-31, సూర్యాస్తమయం: 6-24. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: నవమి ఉదయం 8-05 వరకు, తదుపరి దశమి మర్నాడు ఉదయం 6-30 వరకు. నక్షత్రం: మూల పగలు 3-59 వరకు. వర్జ్యం: పగలు 2-25 నుంచి సాయంత్రం 4-00 వరకు, పునర్ వర్జ్యం రాత్రి 1-09 నుంచి రాత్రి 2-41 వరకు. రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 4-53 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-54 నుంచి ఉదయం 9-41 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-14 నుంచి రాత్రి 12-02 వరకు. అమృతకాలం: ఉదయం 9-41 నుంచి ఉదయం 11-16 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్‌కు క్యాన్సర్

ఆదిత్య ఎల్ 1 ప్రయోగం రోజే నిర్ధారణ › 7

# ఛోటే భాయ్‌కా బడే భాయ్!

బీజేపీ-కాంగ్రెస్ మిలాఖత్

ప్రధాని టూర్‌లో బట్టబయలు

ఈనాటి ఈ బంధం ఏనాటిదో



చేతిలో చెయ్యేసి... | ఆదిలాబాద్‌లో సోమవారం జరిగిన సభలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ ఆత్మీయ కరచాలనం

### మోదీని తన పెద్దన్నగా పేర్కొన్న రేవంత్‌రెడ్డి

వారంలోనే సీఎం నాలుక మడత.. తెగిడిన నోటితోనే ప్రశంసలు

ఇన్నాళ్లూ చాటుమాటుగా సాగిన బీజేపీ-కాంగ్రెస్ బంధం

ఆదిలాబాద్ పర్యటనలో బయటపడిన ఇరు పార్టీల స్నేహం

నాడు బీఆర్‌ఎస్ సర్కారుకు కేంద్రం అడుగడుగునా అడ్డంకులు

నేడు రేవంత్ ప్రభుత్వం అడిగిందే తడవుగా అనుమతులు

ఆగమేఘాలపై ఎలివేటెడ్ కారిడార్లు, ఐఐటీహెచ్ మంజూరు

• **నిన్న బేకార్.. నేడు సూపర్**

*గుజరాత్ మాడల్ అంటే ఊర్లో ఉన్నోళ్లను తగలబెట్టుడా? బెదిరించి ఇతర రాష్ట్రాల పెట్టుబడులను మీ రాష్ట్రానికి గుంజుకుపోవుడా?*

*- ఫిబ్రవరి 27న సీఎం రేవంత్*

*గుజరాత్ మాదిరిగా తెలంగాణలో కూడా అభివృద్ధి జరగాలంటే ప్రధాని మోదీ సహకారం అవసరం.*

*- సోమవారం ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్*

హైదరాబాద్, మార్చి 4 (నమస్తే తెలంగాణ): నువ్వు కొట్టినట్టు చేస్తే.. నేను ఏడ్చినట్టు చేస్తా.. అన్నట్టుగా ఉంది రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ తీరు. ఇరు పార్టీల మధ్య ఉన్న చీకటి ఒప్పందం ఇప్పటికే పలుమార్లు బయటపడగా సోమవారం ఆదిలాబాద్ వేదికగా ఖుల్లంఖుల్లాగా తేలిపోయింది. నిన్నటి వరకు ప్రధానిపై తీవ్ర విమర్శలు గుప్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదిలాబాద్‌లో 'పెద్దన్న' అంటూ మోదీపై ప్రత్యేక ప్రేమాభిమానాలు కనబరిచారు. దీనినిబట్టి ఇరు పార్టీల మధ్య ఉన్న చాటుమాటు ఒప్పందం మరోమారు బహిర్గతమైంది. ఇప్పుడే కాదు, గతంలోనూ ఇందుకు ఉదాహరణగా నిలిచే ఘటనలు చాలానే జరిగాయి. కేసీఆర్ హయాంలో › 3వ పేజీలో



సోమవారం తెలంగాణభవన్‌లో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్‌ఎస్ నేతల భేటీలో మాట్లాడుతున్న అధినేత కేసీఆర్. చిత్రంలో మాజీమంత్రులు కేటీఆర్, పువ్వాడ, ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ మధుసూదనాచారి తదితరులు

# వసూల్ కాంగ్రెస్

### అధికారంలోకి రాగానే అరాచకం మొదలు: కేసీఆర్



నామా నాగేశ్వర్‌రావు



బోయినపల్లి వినోద్



మాలోత్ కవిత



కొప్పుల ఈశ్వర్

**బీఆర్‌ఎస్ తొలి జాబితా విడుదల**

4 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన › 3

ఖమ్మం నుంచి నామా, మానుకోటకు కవిత

పెద్దపల్లిలో కొప్పుల, కరీంనగర్ నుంచి వినోద్

కర్ణాటక తరహాలో వ్యాపారులను వేధిస్తున్నరు

త్వరలోనే కాంగ్రెస్ నిజస్వరూపం బట్టబయలు

రాష్ట్ర ప్రభుత్వంలో లుకలుకలు మొదలైనయ్

2-3 నెలల్లో ప్రజలకు మరింత అర్థమవుతుంది

కరెంటు పోంగనే జనం 'జై కాంగ్రెస్' అంటున్నరు

బీఆర్‌ఎస్ సర్కారు చూసింది మానవీయకోణమే

మావి క్యాస్ట్ రేషియో లెక్కల పథకాలు కావు

తెలంగాణ ప్రజల ప్రబలశక్తి.. బీఆర్‌ఎస్ ఒక్కటే

భవిష్యత్తు మనదే.. ధీరోదాత్తులుగా నిలబడండి

ఖమ్మం, మహబూబాబాద్ నియోజకవర్గాల నాయకులతో భేటీలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, మార్చి 4 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీది అరాచక, దోపిడీ చరిత్ర అని, అధికారంలోకి రాగానే వసూళ్లపర్వానికి తెరతీశారని బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కే చంద్రశేఖర్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారంలోకి వచ్చీరాగానే పారిశ్రామికవేత్తలను, రియల్‌ఎస్టేట్ వ్యాపారులను, మైనింగ్ ఇలా అనేకరంగాలవారిని కర్ణాటక తరహాలో వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తమ వద్ద సమస్త సమాచారం ఉన్నదని › 3వ పేజీలో

## టీఎస్‌టీపీపీ-2 జాతికి అంకితం

ఎన్టీపీసీలో 800 మెగావాట్ల సామర్థ్యంతో రెండో యూనిట్

ఆదిలాబాద్‌లో వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

## కుటుంబ పాలనలో కూటమి నేతలు

అవినీతిలో మునిగితేలుతున్న ఇండియా కూటమి

రాష్ట్రంలో లూట్, ఝూటా సర్కార్: ప్రధాని మోదీ › 10

## 13న ఎన్నికల షెడ్యూల్?

12 రాష్ట్రాల్లో మోదీ పర్యటన ముగియగానే ప్రకటన › 7

జోరుగా సాగుతున్న చర్చ

ఏర్పాట్లు పూర్తిచేసిన ఈసీ



## యాదాద్రి అదనపు కలెక్టర్ సస్పెన్షన్

ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారంతో వేటు › 3

## ఫిట్‌మెంట్ 40% ఇవ్వండి

హెచ్‌ఆర్‌ఏ 28% చేయండి


కనీస వేతనం 35 వేలకు.. పెన్షన్ 17 వేలకు పెంచాలి

ఓపీఎస్‌ను అమలుచేయాలి

పీఆర్సీ కమిటీకి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల వినతి › 8

## డీఎస్సీకి తొలిరోజు 300 దరఖాస్తులు

500 మంది ఫీజు చెల్లింపు › 8




• **నీటి కోసం నిరసన**



సాగునీటి కోసం రాష్ట్రవ్యాప్తంగా రైతులు రోడ్డెక్కుతున్నారు. ఎస్సారెస్పీ నుంచి నీటిని విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడాలని కోరుతూ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల రైతులు సోమవారం అనంతసాగర్ వద్ద ఉన్న ఎస్సారెస్పీ కెనాల్‌పై రాస్తారోకోకు దిగారు. దీంతో పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.

## ఇంతకాలం ఏం చేశారు?



ప్రాజెక్టు నిర్మాణం 2016లో ప్రారంభమైతే

అక్రమాలపై 2024లో పిటిషన్ దాఖలు చేస్తారా?

మేం ప్రశ్నించడం మొదలుపెడితే.. జవాబివ్వగలరా?

కాళేశ్వరం పిటిషన్‌పై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు › 11

## పాపడాలు, నిరోధ్‌లు అమ్ముతున్నరా?

**బతుకమ్మ చీరలతో ఆరేండ్లుగా మీరంతా దొబ్బితిన్నది చాలదా?.. ఇంకేం ఆర్డర్లు?**

**సిరిసిల్ల నేతన్నలపై కాంగ్రెస్ నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి నోటి దురుసు**

**సోషల్ మీడియాలో కేకే ఆడియో వైరల్**

**ఆయన వ్యాఖ్యలపై పద్మశాలి వర్గం ఫైర్**

**క్షమాపణ చెప్పకుంటే సీఎం సభను అడ్డుకుంటామని నేతన్నల హెచ్చరిక**



రాజన్న సిరిసిల్ల, మార్చి 4 (నమస్తే తెలంగాణ): అధికారం రాగానే కాంగ్రెస్ నేతలు రెచ్చిపోతున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తే కేసులు పెడతామంటూ విలేకరులను హెచ్చరిస్తున్నారు. వస్త్ర పరిశ్రమకు ఆర్డర్లు ఇవ్వకపోవడంతో ఓ నేత కార్మికుడు పాపడాలు అమ్ముకుంటున్న దయనీయ ఘటనకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఓ విలేకరికి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ఫోన్ చేసి బెదిరించారు. అంతేకాదు.. › 3వ పేజీలో

## ప్రజల్ని దోచుకునేందుకేనా ఎల్‌ఆర్‌ఎస్?

నాడు ఉచితంగా అమలు చేస్తామన్న కాంగ్రెస్.. నేడు 20వేల కోట్ల వసూలుకు సిద్ధమైంది › 3

అప్పుడు కేసు వేసిన కోమటిరెడ్డి ఇప్పుడేం చేస్తారు?.. రద్దు చేస్తామన్న ఉత్తమ్ మాట్లాడరేం?

చార్జీల రద్దు కోరుతూ 6న అన్ని నియోజకవర్గాల్లో ధర్నాలు.. 7న కలెక్టర్లకు వినతులు: కేటీఆర్

## లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు మినహాయింపు లేదు

### చట్టానికి వారేమీ అతీతులు కారు: సుప్రీంకోర్టు



చట్టసభల్లో ప్రశ్నలు అడగడానికి, ఓటుకు లంచం తీసుకోవడం తప్పే

వారికి రాజ్యాంగ రక్షణ కల్పించలేం

విచారణను ఎదుర్కోవాల్సిందే

సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు

25 ఏండ్లనాటి తీర్పు కొట్టివేత

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మార్చి 4 (నమస్తే తెలంగాణ): చట్టసభల్లో ఎవరైనా సభ్యులు అవినీతికి పాల్పడితే వారిని విచారించే విషయంపై సుప్రీంకోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. లంచం కేసుల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలకు మినహాయింపులేవీ ఇచ్చేదిలేదని కోర్టు తేల్చి చెప్పింది. చట్టసభల్లో ప్రశ్నలు అడిగేందుకు, ప్రసంగాలు చేసేందుకు, ఓట్లు వేసేందుకు లంచం తీసుకుంటే ఆయా సభ్యులకు రాజ్యాంగపరంగా రక్షణ కల్పించలేమని స్పష్టంచేసింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి › 7వ పేజీలో



## భట్టి బైపాస్!

**అధికారిక ప్రకటనల నుంచి డిప్యూటీ సీఎం ఔట్**

**ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాల కార్యక్రమం**

**ఎంపిక చేసిన పత్రికలకు మాత్రమే ప్రకటనలు**

**సీఎం రేవంత్‌రెడ్డి మినహా ఎవరికీ దక్కని చోటు**

**పొన్నం, దామోదర రాజనర్సింహకూ అవమానం**

హైదరాబాద్, మార్చి 4 (నమస్తే తెలంగాణ): డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను పక్కన పెట్టేశారా..? ప్రజాస్వామిక ప్రభుత్వం అని చెప్పుకొనే కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి వంద రోజులు కూడా కాక ముందే 'వ్యక్తిస్వామ్యం'గా మారిందా..? ప్రజలకు ప్రజాప్రతినిధులకు 'స్వేచ్ఛ' › 2వ పేజీలో